1

# అపొస్తలుల కార్యములు 8లో మార్పుల వర్ణన

*"... యెరూషలేములోని సంఘమునకు గొప్ప హింస కలిగినందున, అపొస్తలులు తప్ప అందరు యూదయ సమరయ దేశములయందు చెదరిపోయిరి. ... కాబట్టి, చెదరిపోయినవారు సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారముచేసిరి" (అపొస్తలుల కార్యములు 8:1-4).*

సంఘారంభం తరువాత త్వరలో క్రైస్తవులపై గొప్ప హింసాకాండ మొదలయ్యింది. యెరూషలేమునుండి చెదరిపోయినవారు వాక్యాన్ని ప్రకటించుతూ సంచారం చేశారు. సువార్తికుడైన ఫిలిప్పు పనిలో మార్పుకు సంబంధించిన రెండు సంగతులను అపొస్తలుల కార్యములు 8 చెప్పుతోంది. దేవుడు తన కుమారుని ద్వారా ప్రసాదించే రక్షణను పొందడానికి ఏమి చేయాలో ఈ వర్ణనలు ఉపదేశిస్తాయి.

## సమరయుల మార్పు (8:5-13ఎ)

ఫిలిప్పు సమరయ పట్టణం వెళ్లి క్రీస్తును ప్రజలకు ప్రకటించాడు (5 వచనం). "అయితే ఫిలిప్పు దేవుని రాజ్యమును గూర్చియు యేసుక్రీస్తు నామమును గూర్చియు సువార్త ప్రకటించుచుండగా వారతని నమ్మి, పురుషులును స్త్రీలును బాప్తిస్మము పొందిరి" (12 వచనం).

ఫిలిప్పు ప్రకటిస్తుండగా సమరయులు సువార్త విన్నారు. వారు యేసునందు విశ్వాసముంచి బాప్తిస్మం పొందారు. పెంతెకొస్తు దినాన 3000 మంది పొందిన రక్షణ సంకల్పాన్నే సమరయులు కూడ పొందారు (అపొస్తలుల కార్యములు 2). ఫలితం కూడా (ఒక్కటే) అదే. నమ్మికయుంచిన విధేయతతో కూడిన విశ్వాసంతో ప్రత్యుత్తరమిచ్చినవారు రక్షింపబడి క్రైస్తవులయ్యారు.

నశించినవారికి క్రీస్తు పూర్తిగా ప్రకటింపబడినప్పుడు, బాప్తిస్మము ఆ సందేశంలో ఎల్లప్పుడు చేర్చబడియుంటుంది. దేవుని వాక్యానికి నమ్మకంగా ఉండాలంటే, పెంతెకొస్తు దినాన పేతురు తన ప్రసంగంలో స్పష్టంగా ఉపదేశించినట్టు బాప్తిస్మం యొక్క ఉద్దేశం అదే అయ్యుండాలి: "- మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" (అపొస్తలుల కార్యములు 2:38).

## ఐతియోపీయుని మార్పు (8:26-40)

> అందుకు ఫిలిప్పు నోరు తెరచి [యెషయాలో] ఆ లేఖనమును అనుసరించి అతనికి యేసును గూర్చిన సువార్త ప్రకటించెను. వారు త్రోవలో వెళ్లుచుండగా నీళ్లున్న యొక చోటికి వచ్చినప్పుడు నపుంసకుడు, "ఇదిగో నీళ్లు, నాకు బాప్తిస్మమిచ్చుటకు ఆటంకమేమని అడిగి రథము నిలుపమని ఆజ్ఞాపించెను." [ఫిలిప్పు, "నీవు పూర్ణ హృదయముతో విశ్వసించినయెడల పొందవచ్చునని చెప్పెను." అతడు, "యేసుక్రీస్తు దేవుని కుమారుడని విశ్వసించుచున్నానని యుత్తరమిచ్చెను."] ఫిలిప్పు నపుంసకుడు ఇద్దరును నీళ్లలోనికి దిగిరి. అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మమిచ్చెను. వారు నీళ్లలోనుండి వెడలి వచ్చినప్పుడు ప్రభువు **ఆత్మ** ఫిలిప్పును కొనిపోయెను, నపుంసకుడు సంతోషించుచు తన త్రోవను వెళ్లెను (35-39 వచనాలు).

అపొస్తలుల కార్యములు 8:26-40లోని వర్ణననుండి, నాలుగు ప్రాముఖ్యమైన సంగతులను మనం నేర్చుకుందాం.

(1) "యేసును" ప్రసంగించడంలో బాప్తిస్మము చేర్చబడింది. ఫిలిప్పు "అతనికి యేసును గూర్చిన సువార్తను ప్రకటించాడు" (35 వచనం). నశించిన ఆ వ్యక్తికి "యేసును" ప్రకటించడంలో యేసును స్వీకరించడానికి అతడేమి చేయాలో ఫిలిప్పు ఉపదేశించాడు. "యేసును" గూర్చి ప్రకటించడంలో బాప్తిస్మం యొక్క అవసరతయు చేర్చబడింది. నీళ్లున్న యొక చోటికి వచ్చినప్పుడు, ప్రభువునకు లోబడి తన పాపముల క్షమాపణ యొక్క అవకాశాన్ని ఆ ఐతియోపీయుడు చూచాడు.

(2) బాప్తిస్మము చిలకరింపు కాదు. ఫిలిప్పు నపుంసకుడు యిద్దరును నీళ్లలో దిగినందున యిది చిలకరింపో లేక నీటి కుమ్మరింపో కాదు. క్రొత్త నిబంధన అంతటిలో, చిలకరింపుకు అటు యొక ఆజ్ఞగాని, యిటు మాదిరిగాని లేదు. క్రొత్త నిబంధనలో, బాప్తిస్మం ఎప్పుడైనా పాతిపెట్టడం, ముంచడమైయుంది (రోమా 6:3, 4 చూడు).

(3) కేవలం మతస్థుడుగా ఉంటే చాలదు. ఐతియోపీయుడు కూడ మతస్థుడే, అయినా అతడప్పటికి రక్షింపబడనివాడుగానే ఉన్నాడు. మోషే ధర్మశాస్త్రం క్రింద ఆరాధించడానికి గాను, ఐతియోపీయానుండి యెరూషలేమునకు పయనించాడు. అతడు యింటికి తిరిగి వెళ్లుతుండగా, పాత నిబంధన లేఖనములనుండి అతడు చదువుతునే ఉన్నాడు. యెషయా 53లో యేసును గూర్చిన ప్రవచనం వద్దకు అతడు చేరుకున్నాడు. ఏదియెలాగున్నా, యేసు అంటే ఎవరో అతనికి తెలియదు సరిగదా తననుండి ఆయన ఏమి కోరుతున్నదియు ఎరుగనివాడైయున్నాడు. అర్థం చేసికొనడానికి సహాయం చేయుమని అతడు ఫిలిప్పునడిగాడు. ఐతియోపీయుడైన ఆ మనుష్యుడు మతస్థుడై (భక్తుడై) యుండడం చాలదు. భక్తి కలిగియుండడానికి తోడు, అతడు లోబడినవాడైయుండడం అవసరం (మత్తయి 7:21).

(4) యేసు దేవుని కుమారుడని ఒప్పుకొనడం అవసరం. ప్రవక్త ఎవరిని గూర్చి మాట్లాడాడో ఐతియోపీయుడు ఫిలిప్పును అడిగాడు. ఫిలిప్పు ఆ అవకాశాన్ని పురస్కరించుకొని, యేసు అనే వ్యక్తిని గూర్చి తెలియపరచడం మాత్రమే గాక,

రక్షింపబడడానికి ఆయన ఏమి కోరుతున్నారో కూడ వివరించాడు. ఆ ఐతియోపీయుడు నీళ్లను చూచినప్పుడు, "బాప్తిస్మం పొందడానికి తనకు ఆటంకమేమి?" అని ఫిలిప్పు నడిగాడు (36 వచనం). అతనికిని, పాపక్షమాపణ కొరకైన తన బాప్తిస్మానికిని మధ్య నిలిచింది ప్రభువైన యేసునందలి తన విశ్వాసాన్ని ఒప్పుకొనడం ఒక్కటి మాత్రమే. ఆ సంగతి ఫిలిప్పు అతనికి తెలిపినప్పుడు, "యేసు క్రీస్తు దేవుని కుమారుడని విశ్వసించు చున్నానని ఉత్తరమిచ్చెను" (37బి వచనం).

యేసునందలి తన విశ్వాసాన్ని అలా ఒప్పుకొని, బాప్తిస్మానికి ఆ ఐతియోపీయుడు సిద్ధంగా ఉన్నాడు. ఫిలిప్పును ఆ ఐతియోపీయుడును నీళ్లలోనికి దిగిరి, ఫిలిప్పు అతనికి పాపక్షమాపణ నిమిత్తము ముంచడం యిచ్చాడు. ఒకడు క్రైస్తవుడవ్వడానికి ఏమి చేయాలో లేఖనాలను యింకా సరళం చేయగలవా? తన పాపములు క్షమింపబడడానికిని, ప్రభువు సంఘంలో సభ్యుడవ్వడానికిని ఐతియోపీయుడు చేసిందేమి? అతడు సువార్త విన్నాడు (30–39 వచనాలు), అతడు యేసునందు విశ్వాసముంచాడు (37 వచనం), యేసునందలి తన విశ్వాసాన్ని ఒప్పుకున్నాడు (37 వచనం), అతడు బాప్తిస్మం పొందాడు (38 వచనం).

అపొస్తలుల కార్యములు 2లో మార్పుపొందిన 3000 మందిలో, మారుమనస్సు పొందుడని జనులకు చెప్పబడింది. ఐతియోపీయుని మార్పులో మారుమనస్సు ప్రత్యేకించి చెప్పబడకపోయినా, అతడు మారుమనస్సు పొంద నిరాకరించాడని అది సూచించదు. 3000 మందికి ఎలా అవసరమో, మారుమనస్సు అతనికినీ అవసరమే. అవి తేటగా గుప్తమైయున్నా, అపొస్తలుల కార్యాలు మనం చదువుతుండగా, ప్రతి మార్పులోను రక్షణకు ఆవశ్యముగా కోరబడినవన్నిటిని లూకా ఎల్లవేళలా దాఖలు చేయలేదని మనం గమనిస్తాం.

మార్పు జరిగిన ప్రతి సందర్భంలోను, రక్షింపబడువారికి బాప్తిస్మం అవసరమై యున్నట్టు ప్రత్యేకించి ప్రస్తావించబడింది. దేవుడు పక్షపాతి కాడు గనుక, రక్షింపబడడానికి అవశ్యంగా ఒకరి దగ్గర ఏది కోరబడిందో యితరులను అదే కోరినప్పుడు మనం రక్షింపబడడానికి ఒకనికి అవసరమైనది ఏదో దానిని గూర్చి నిశ్చయం కలిగియుండవచ్చు (అపొస్తలుల కార్యములు 10:34).